**Hall Ticket Number**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

(*To be filled by the Candidate*)

**S. No.** **46664**

**SET CODE**
**S-5**

**Booklet Code**
**B**

Signature of the Invigilator

## PAPER - IV (పేపర్ - IV)

### INSTRUCTIONS TO THE CANDIDATE (అభ్యర్థికి సూచనలు)

### (Read the Following instructions carefully before Answering)

### (జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా పరిశీలించవలెను)

1. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to the candidate along with Question Paper Booklet. Please read and follow the instructions on the OMR Answer Sheet for marking the correct response.
అభ్యర్థులకు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌తో పాటు ఆప్టికల్ మార్క్ రీడర్ (ఓఎంఆర్) జవాబు పత్రం అందించబడును. అభ్యర్థులు జవాబులు ఇచ్చే ముందు ఓఎంఆర్ జవాబు పత్రంపై ఉన్న సూచనలు జాగ్రత్తగా పరిశీలించవలెను.
2. The Candidate should ensure that the **Hall Ticket Number** and **Name of the Candidate** are properly printed on the OMR Answer Sheet provided to you. **The Candidates are further instructed to ensure that the booklet code printed on OMR Answer Sheet is same as the Question Paper Booklet code supplied to you.**
అభ్యర్థి ఓఎంఆర్ జవాబుపత్రంపై కేటాయించిన ప్రదేశంలో **హాల్‌టికెట్ నంబర్** మరియు **పేరు** సరిగా ప్రింట్ అయినదా లేదా అని సరిచూసుకోవలెను. **అభ్యర్థి తనకు ఇచ్చిన ఓఎంఆర్ జవాబు పత్రం మీద ముద్రించిన బుక్‌లెట్ కోడ్, ఇచ్చిన ప్రశ్నాపత్రం మీద ముద్రించిన బుక్‌లెట్ కోడ్ ఒకటే అయినదో లేదో సరిచూసుకొనవలెను.**
3. This booklet contains **200** Questions and candidates shall answer all of them in **180** minutes.
ఈ ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌లో **200** ప్రశ్నలు ఉన్నాయి మరియు అభ్యర్థులు వీటన్నింటికీ **180** నిమిషాలలో జవాబులు పూరించవలెను.
4. ***One* mark** will be awarded for every correct answer for post code **11** and ***half* mark** for post code **13**. **There are no negative marks.**
సరైన ప్రతీ జవాబుకు పోస్ట్ కోడ్ **11** కు **ఒక మార్కు**, పోస్ట్ కోడ్ **13** కు **అర మార్కు** కేటాయించడం జరుగుతుంది. **ఎటువంటి రుణాత్మక మార్కులు లేవు.**
5. **Immediately on opening the Question Paper Booklet by tearing off the paper seal, please check for (i) The same booklet code (A/B/C/D) on each page, (ii) Serial Number of the questions (1-200), (iii) The number of pages and (iv) Correct Printing.** In case of any defect, please report to the invigilator and ask for replacement of booklet with same code within five minutes from the commencement of the test.
**ఒకసారి ప్రశ్నాపత్రం బుక్‌లెట్ సీల్‌ను విడదీసిన వెంటనే అభ్యర్థులు ముఖ్యంగా (i) తమకు కేటాయించిన బుక్‌లెట్ కోడ్ ఎ / బి / సి / డి ప్రతీ పేజీపై ఉన్నదో లేదో పరిశీలించుకోవలెను, (ii) 1 నుండి 200 వరకు ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నవి లేనివి పరిశీలించుకోవలెను, (iii) పేజీల సంఖ్య మరియు (iv) సరైన ముద్రణ.** పైన పేర్కొన్న విషయాలలో ఏదైనా తప్పులు దొర్లిన యెడల అభ్యర్థులు తమ పర్యవేక్షకుని దృష్టికి తీసుకువెళ్లి పరీక్ష ప్రారంభమైన 5 నిమిషాలలో ప్రశ్నాపత్రాన్ని మార్చుకోవలెను.
6. Answers to the questions must be entered only on OMR Answer Sheet by completely shading the appropriate circle with **Ball Point Pen (Blue or Black) only**.
**నీలం లేదా నలుపు బాల్‌పాయింట్ పెన్నుతో** ఓఎంఆర్ జవాబుపత్రంపై పూర్తిగా సరైన వృత్తాన్ని ఎన్నుకుని జవాబును పూరించవలెను.
7. The OMR Answer Sheet will be invalidated if the circle is shaded using Pencil or if more than one circle is shaded against each question **even with a small dot**.
ఓఎంఆర్ జవాబు పత్రంపై వృత్తంలో పెన్సిల్‌తో రుద్దినా లేదా ఒక వృత్తములో కన్నా ఎక్కువ వృత్తాలలో **చిన్న చుక్క పెట్టినా** లేదా రుద్దినా అవి మూల్యాంకనానికి పరిగణించబడవు.
8. Change of answer is NOT Allowed.
జవాబును ఎట్టి పరిస్థితులలోను మార్చుటకు అనుమతించబడదు.
   - ➢ The Candidates must fully satisfy themselves about the accuracy of the answer before darkening the appropriate circle of (1), (2), (3) or (4) in the OMR Answer Sheet with Blue/Black Ball Point Pen, as it is not possible to change or erase once darkened.
   ఒకసారి ఓఎంఆర్ జవాబుపత్రంపై పూరించిన జవాబును చెరపడం కుదరదు కాబట్టి అభ్యర్థులు క్షుణ్ణంగా ఆలోచించి జవాబును నీలం లేదా నలుపు బాల్‌పాయింట్ పెన్నుతో (1), (2), (3) లేదా (4) వృత్తాలలో ఒక వృత్తాన్ని ఎన్నుకుని పూరించవలెను.

PTO

- Use of Eraser or White Fluid on the OMR Answer Sheet is not permitted as the OMR Answer Sheet is machine gradable and it may lead to wrong evaluation.
  మూల్యాంకనం యంత్రం ఆధారంగా చేయుట వలన ఓఎంఆర్ జవాబు పత్రంపై వైట్ ఫ్లూయిడ్ గాని, రబ్బరు గాని వాడుటకు అనుమతి లేదు.

9. The OMR Answer Sheet will not be valued if the candidate:
   అభ్యర్థి ఓఎంఆర్ జవాబు పత్రంపై ఈ దిగువ పేర్కొన్నవి చేసిన యెడల జవాబుపత్రం మూల్యాంకనం చేయబడదు:
   (a) Writes the Hall Ticket Number on any part of the OMR Answer Sheet except in the space provided for the purpose,
   ఓఎంఆర్ జవాబు పత్రంపై సూచించిన ప్రదేశంలో కాక హాల్‌టికెట్ నెంబర్‌ను వేరే ప్రదేశంలో ఎక్కడ వ్రాసినట్లైనను,
   (b) Writes any irrelevant matter including religious symbols, words, prayers or any communication what so ever in any part of the OMR Answer Sheet,
   ఓఎంఆర్ జవాబు పత్రంపై మతపరమైన చిహ్నాలు, పదాలు, గుర్తులు, ప్రార్థనలు మరే ఇతర అసంబంధమైన సమాచారం వ్రాసినట్లైనను,
   (c) Adopts any other malpractice.
   ఎటువంటి దుష్ప్రవర్తనకు పాల్పడినను.
10. Electronic gadgets like Cell Phone, Pager, Calculator, Electronic watches and Mathematical/Log Tables are not permitted into the examination hall.
    పరీక్ష హాలులోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలైన అనగా సెల్‌ఫోన్, పేజర్, కాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ వాచీలు, గణిత/లాగ్ బుక్‌లు అనుమతించబడవు.
11. Rough work should be done only in the space provided in the Question Paper Booklet.
    ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌లో కేటాయించిన ప్రదేశంలో మాత్రమే రఫ్ వర్క్ చేసుకోవలెను.
12. Once the candidate enters the Examination Hall, he/she shall not be permitted to leave the Hall till the end of the examination.
    అభ్యర్థి ఒకసారి పరీక్షా హాలులోకి ప్రవేశించిన తర్వాత పరీక్షా సమయం ముగిసే వరకు బయటకు పంపబడరు.
13. Ensure that the Invigilator puts his/her signature in the space provided on Question Paper Booklet and the OMR Answer Sheet. Candidate should sign in the space provided on the OMR Answer Sheet.
    అభ్యర్థి తన ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌పై కేటాయించిన ప్రదేశంలో పర్యవేక్షకుని యొక్క సంతకం తీసుకొనవలెను. అలానే ఓఎంఆర్ జవాబుపత్రంపై అభ్యర్థి కేటాయించిన ప్రదేశంలో తన సంతకం చేయవలెను.
14. The candidate should write the Question Paper Booklet code and its serial number and sign in the space provided in the Nominal Rolls.
    నామినల్ రోల్స్‌పై నిర్దేశించిన ప్రదేశంలో అభ్యర్థి ప్రశ్నాపత్రం బుక్‌లెట్ కోడ్ మరియు దాని క్రమ సంఖ్యను తప్పనిసరిగా వ్రాయవలెను మరియు నిర్దేశించిన ప్రదేశంలో సంతకం చేయవలెను.
15. Return the OMR Answer Sheet to the invigilator before leaving the Examination Hall. Failure to return the OMR Answer Sheet is liable for criminal action and the result will be kept withheld. The Question Paper Booklet shall be taken away by the candidate and should be preserved till the declaration of results.
    పరీక్షా హాలు నుంచి బయటకు వెళ్లినపుడు ఓఎంఆర్ జవాబుపత్రాన్ని పర్యవేక్షకునికి అందజేయవలెను. ఓఎంఆర్ జవాబుపత్రం అందజేయనిచో అభ్యర్థిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది మరియు అతడి ఫలితాలను నిలువరించబడును (విత్ హెల్డ్). అభ్యర్థి ఈ ప్రశ్నాపత్రమును తన వెంట తీసుకువెళ్లవచ్చును మరియు ఫలితాలను వెల్లడించే వరకు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను తమ వద్ద జాగ్రత్తగా భద్రపర్చుకోవలెను.

**NOTE:** If any ambiguity arises in translations in any question, then the text/matter stated in English version shall be treated as final, since the Question Paper Booklet is printed in two languages viz. English / Telugu or English / Urdu.
ఏదైనా ప్రశ్న అనువాదాలలో అస్పష్టత ఉంటే, ఇంగ్లీష్‌లో పేర్కొన్న టెక్స్ట్/విషయం సరియైనదిగా భావించవలెను. ఎందుకంటే ప్రశ్నాపత్రం బుక్లెట్ రెండు భాషలలో (ఇంగ్లీష్/తెలుగు లేదా ఇంగ్లీష్/ఉర్దూ) ముద్రించబడినది.

**This booklet consists of 48 Pages including Cover Page and Pages of Rough Work.**
**ఈ ప్రశ్నాపత్రం బుక్‌లెట్ కవరుపేజీ మరియు రఫ్ వర్క్ పేజీలతో కలిపి 48 పేజీలు కలిగి ఉన్నది.**

**S-5** **Booklet Code B**

**Time : 3 Hours** **Marks : 200/100**

**Instructions :**

(i) ***One* mark** will be awarded for every correct answer for post code **11** and ***half* mark** for post code **13**. **There are no negative marks.**

సరైన ప్రతీ జవాబుకు పోస్ట్ కోడ్ **11** కు **ఒక మార్కు**, పోస్ట్ కోడ్ **13** కు **అర మార్కు** కేటాయించడం జరుగుతుంది. **ఎటువంటి రుణాత్మక మార్కులు లేవు**.

(ii) Choose the correct or most appropriate answer from the given options to the following questions and darken, with Blue/Black Ball Point Pen the corresponding digit **(1), (2), (3)** or **(4)** in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately provided to you.

దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె **(1), (2), (3)** లేదా **(4)** వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల వృత్తాన్ని నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్ను ఉపయోగించి నింపవలెను.

---

1. 25 mL of 0.30 M weak monobasic acid solution is neutralised with 25 mL of 0.1 M NaOH solution. The pH of the resulting solution is
($K_a$ of weak acid is $5.0 \times 10^{-5}$) (log 5 = 0.70, log 2 = 0.30)
25 mL ల 0.30 M బలహీనమైన ఏకక్షారత ఆమ్ల ద్రావణం 25 mL ల 0.1 M NaOH ద్రావణంతో తటస్థీకరించబడింది. ఫలిత ద్రావణం pH ఎంత?
(బలహీన ఆమ్లము $K_a = 5.0 \times 10^{-5}$) (log 5 = 0.70, log 2 = 0.30)
(1) 2.0 (2) 5.0 (3) 4.0 (4) 3.0

2. Which one of the following processes is not suitable for the purification/extraction of the given metal?
(1) Purification of Nickel using Carbon monoxide by Mond process.
(2) Purification of Zirconium using Van Arkel-de Boer process.
(3) Cinnabar (HgS) is roasted in air and heated to extract Hg.
(4) Electrolysis of Sodium Chloride aqueous solution to extract Sodium.
క్రింది వానిలో ఏ లోహ సంగ్రహణ చర్య లేదా లోహశుద్ధి ప్రక్రియ ఇచ్చిన లోహానికి వీలుకాదు?
(1) మాండ్ విధానంలో కార్బన్ మోనాక్సైడ్‌ను ఉపయోగించి నికెల్‌ను శుద్ధిచేయడం.
(2) వాన్ ఆర్కెల్ డి బోయిర్ విధానంలో జిర్కోనియంను శుద్ధిచేయడం.
(3) సిన్నబార్ (HgS) ను గాలిలో భర్జనం చేసి ఆ తర్వాత వేడిచేసి మెర్క్యూరి లోహాన్ని సంగ్రహించడం.
(4) సోడియం లోహాన్ని సంగ్రహించడానికి సోడియం క్లోరైడ్ జలద్రావణాన్ని విద్యుద్విశ్లేషణ చేయడం.

3. Which one of the following pairs of monomers form a thermosetting polymer bakelite?
(1) 1, 3-Butadiene, Styrene (2) Urea, Formaldehyde
(3) Phenol, Formaldehyde (4) Melamine, Formaldehyde
క్రింది వాటిలో ఏ జత మోనోమర్‌లు థర్మోసెట్టింగ్ పాలిమర్ బేకలైట్‌ను ఏర్పరుస్తాయి?
(1) 1, 3-బ్యూటడైయీన్, స్టైరీన్ (2) యూరియా, ఫార్మాల్డిహైడ్
(3) ఫినాల్, ఫార్మాల్డిహైడ్ (4) మెలమైన్, ఫార్మాల్డిహైడ్

4. Which one of the following is not a use of pesticide?
   (1) prevention, destroying or control pests
   (2) prevention of unwanted species of plants and animals that are harmful
   (3) prevention of interference of pests with the production, processing, storage of food stuffs etc
   (4) Allow the premature fall of crops

క్రింది వానిలో ఏది కీటక సంహారిణి (pesticide) ఉపయోగం కాదు?
   (1) కీటకాల నియంత్రణ, నాశనం చేయడం లేదా నివారణ చేయడం
   (2) నష్టం కలిగించే వ్యర్థ మొక్కలను, జంతువులను నివారించడం
   (3) ఆహార పదార్థాల ఉత్పత్తుల్లోను, తయారీ విధాన్నాలోనూ, నిల్వ చేసినప్పుడు, కీటకాల ప్రభావం తొలగించడం
   (4) పంటలకు సంబంధించి పక్వదశకు రాకుండానే పంటరాలిపోయేట్లు చేయడం

---

5. The standard reduction potentials of the following reactions

   a) $Fe^{3+} + \bar{e} \longrightarrow Fe^{2+}$ and

   b) $Fe^{2+} + 2\bar{e} \longrightarrow Fe$

   are +0.77 V and –0.47 V respectively. Then for the reaction $Fe^{3+} + 3\bar{e} \longrightarrow Fe$, the standard reduction potential (in V) is

క్రింది చర్యలకు

   a) $Fe^{3+} + \bar{e} \longrightarrow Fe^{2+}$ మరియు

   b) $Fe^{2+} + 2\bar{e} \longrightarrow Fe$

ప్రమాణ క్షయకరణ శక్మములు వరుసగా +0.77 V మరియు −0.47 V లు. అయితే $Fe^{3+} + 3\bar{e} \longrightarrow Fe$ చర్యకు ప్రమాణ క్షయకరణ శక్మము (V లలో) ఎంత?

   (1) +0.17   (2) −1.24   (3) −0.057   (4) +0.057

---

6. What is Y in the following reaction sequence?

క్రింది చర్యా క్రమములో Y ఏది?

$$C_6H_5COOH \xrightarrow[\text{(ii) } \Delta]{\text{(i) } NH_3} X \xrightarrow{P_2O_5} Y$$

   (1) $C_6H_5CN$   (2) $C_6H_5NC$   (3) $C_6H_5NH_2$   (4) $C_6H_5CHO$

---

7. In the following reactions X and Y respectively are
క్రింది చర్యలలో X , Y లు వరుసగా

a) $R-COOH+X \xrightarrow{\Delta} R-CO-NHR'$

b) $R-CO-NHR' \xrightarrow[\text{(ii) } H_2O]{\text{(i) } LiAlH_4} Y$

(1) $R'NH_2$ and $R-CH_2NHR'$
(2) $R-NHR'$ and $R'NH_2$
(3) $NH_3$ and $R-NH-R'$
(4) $R-NH_2$ and $R-CH_2-CH_2-NH-R'$

---

8. Choose the correct statements.
A) Pili of *Gonorrhoea* help the bacterium to colonize in the mucus membrane.
B) Plasmids are associated with the chromosomal material of the bacteria.
C) Endospores are extracellular resting spores of bacteria.
D) Transformation technique is useful in studies related to mapping of the bacterial Chromosome.

సరియైన వ్యాఖ్యలను గుర్తించుము.
A) గనేరియా బాక్టీరియంనందుగల పిలై నిర్మాణాలు మ్యూకస్ పొరలో సమూహాలను ఏర్పరచుటలో సహాయపడుతాయి.
B) బాక్టీరియా క్రోమోజోములకు సహాయంగా ప్లాస్మిడ్‌లు వానిని అంటిపెట్టుకొని ఉంటాయి.
C) బాక్టీరియానందు అంతస్సిద్ధ బీజాలు అనునవి విరామ సిద్ధ బీజాలుగా కణం వెలుపలగా ఏర్పడతాయి.
D) బాక్టీరియా క్రోమోజోము జన్యుపటము చేయుట, అధ్యయనంలో జన్యు పరివర్తన ప్రయోగం ఉపయోగపడుతుంది.

(1) A, B (2) B, C (3) C, D (4) A, D

---

9. Choose the incorrect statement.
(1) Taxonomy purely based on the description of morphological characters is called Alpha Taxonomy.
(2) Carl Linnaeus is hailed as Father of Taxonomy.
(3) Genera Plantarum is written based on the morphological characters of flower.
(4) Based on phytochemical data classification is called cytotaxonomy.

సరికాని వ్యాఖ్యను గుర్తించుము.
(1) స్వరూప లక్షణాల వర్ణన మీద మాత్రమే పూర్తిగా ఆధారపడే వర్గీకరణ శాస్త్రాన్ని ఆల్ఫావర్గీకరణ శాస్త్రం అంటారు.
(2) కార్ల్ లిన్నేయస్‌ను వర్గీకరణ పితామహుడుగా కీర్తిస్తారు.
(3) పుష్పము స్వరూప లక్షణాల ఆధారంగా జెనీరా ప్లాంటారమ్ వ్రాయబడినది.
(4) రసాయనిక పదార్థాల సమాచారాన్ని ఉపయోగించి వర్గీకరణను చేయుటను కణాధార వర్గీకరణ అంటారు.

10. Match the following

| List - I | | List - II | |
|---|---|---|---|
| a) | Histones | i) | Found in salivary glands of larvae, Malphigian tubules |
| b) | Lampbrush chromosomes | ii) | Nucleosome core |
| c) | Giant chromosomes | iii) | Sister chromatids of each chromosome move to opposite poles |
| d) | Mitosis | iv) | Found in oocytes of vertebrates |

క్రింది వాటిని జతపరుచుము

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | హిస్టోన్‌లు | i) | లార్వాల లాలాజల గ్రంథులలో, మాల్ఫీజియన్ నాళికలలో ఉంటాయి. |
| b) | లాంప్‌బ్రష్ క్రోమోసోమ్‌లు | ii) | న్యూక్లియోసోమ్ కోర్ |
| c) | జెయింట్ క్రోమోసోమ్‌లు | iii) | ప్రతి క్రోమోసోమ్‌నందలి సోదరి క్రోమాటిడ్లు ఎదురెదురు ధృవాల వైపునకు చలిస్తాయి. |
| d) | సమ విభజన | iv) | సకశేరుకాల స్త్రీ బీజ మాతృ కణాలు (ఊసైట్స్) నందు వుంటాయి. |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-iii, b-i, c-ii, d-iv
(2) a-iv, b-ii, c-iii, d-i
(3) a-ii, b-iv, c-i, d-iii
(4) a-ii, b-iii, c-i, d-iv

---

11. Choose the correct statements.

a) In cyclic photophosphorylation $NADP^+$ is not reduced due to which the rate of $CO_2$ assimilation is decreased.
b) Non-cyclic photophosphorylation stops in the presence of inhibitors like DCMU.
c) The PS II is located on the outer surface of the thylakoids.
d) Robert Hill studied the Red drop Phenomenon in *Chlorella* plant.

సరియైన వ్యాఖ్యలను గుర్తించుము.

a) చక్రీయ కాంతి ఫాస్ఫారిలేషన్ నందు $NADP^+$ క్షయకరణం చెందని కారణంగా $CO_2$ సంశ్లేషణ రేటు తగ్గుతుంది.
b) DCMU వంటి నిరోధకాల వలన అచక్రీయ కాంతి ఫాస్ఫారిలేషన్ నిరోధించబడుతుంది.
c) థైలకాయిడ్‌ల వెలుపలి తలంవైపు PS II లు వుంటాయి.
d) క్లోరెల్లా మొక్కలో అరుణ పతనం అనే దృగ్విషయాన్ని రాబర్ట్ హిల్ అధ్యయనం చేసారు.

(1) (a), (b) (2) (b), (c) (3) (c), (d) (4) (a), (d)

12. Choose the correct statements.
    a) Ethylene and Abscisic acid induce dormancy.
    b) Cytokinins can cause morphogenetic changes.
    c) Phototropic reaction can determine the growth habit of the plants.
    d) The growth rate increases in the presence of excess food materials.

    సరియైన వ్యాఖ్యలను గుర్తించుము.
    a) ఎథిలీన్ మరియు అబ్సిసిక్ ఆమ్లం సుప్తావస్థను ప్రేరేపిస్తాయి.
    b) సైటోకైనిన్‌లు స్వరూప జన్యు మార్పులను తీసుకుని రాగలవు.
    c) మొక్కల పెరుగుదల లక్షణాలను కాంతి అనువర్తన చర్యలు నిర్దేశిస్తాయి.
    d) అధిక ఆహార పదార్థాల వలన పెరుగుదల రేటు ఎక్కువగును.

    (1) (a), (b), (c) (2) (b), (c), (d) (3) (a), (b), (d) (4) (a), (c), (d)

---

13. Identify the natural pollutants among the following
    a) Carbon monoxide b) Lead, Mercury
    c) Pesticides d) Cosmetic products
    e) Urine

    క్రింది వానిలో సహజ కాలుష్యకాలను గుర్తించుము.
    a) కార్బన్ మోనాక్సైడ్ b) సీసం, పాదరసం
    c) చీడనాశకాలు d) సౌందర్య పోషక ఉత్పత్తులు
    e) మూత్రము

    (1) (a), (b), (c) (2) (c), (d), (e) (3) (a), (b), (e) (4) (a), (c), (d)

---

14. The following microbial infection leads to production of interferons by host cells.
    (1) Viruses (2) Bacteria (3) Fungi (4) Protozoans

    క్రింది సూక్ష్మజీవ సంక్రమణం వలన అతిథేయి కణాలు ఇంటర్ ఫెరాన్స్ ఉత్పత్తి చేస్తాయి.
    (1) వైరస్‌లు (2) బాక్టీరియా (3) శిలీంధ్రాలు (4) ప్రోటోజోవన్లు

---

15. Physical treatment of large and small particles from sewage through filteration and sedimentation is called
    (1) Primary treatment (2) Secondary treatment
    (3) Tertiary treatment (4) Quaternary treatment

    మురుగు నీటిలోని పెద్ద, చిన్న కణాలను వడపోత మరియు అవసాదనాల ద్వారా చేసే భౌతిక శుద్ధిని
    (1) ప్రాథమిక శుద్ధి అంటారు (2) ద్వితీయ శుద్ధి అంటారు
    (3) తృతీయ శుద్ధి అంటారు (4) చతుర్థి శుద్ధి అంటారు

---

16. Formation of gametophyte directly from sporophyte without meiosis is
    (1) Apogamy (2) Apospory
    (3) Panthenocarpy (4) Panthenogenesis

    క్షయకరణ విభజన జరగకుండా సిద్ధ బీజదము నుంచి నేరుగా సంయోగ బీజదము ఏర్పడటం.
    (1) అపోగమి (2) అపోస్పోరి
    (3) అనిషేక ఫలనం (4) అనిషేక జననం

17. What will be the status in the mitotic cell division, If a cell is treated with a chemical that prevents DNA synthesis?
(1) No change in the daughter cell DNA over parent DNA.
(2) The daughter cell will have half the chromosome of parent cell.
(3) The parent cell will not divide.
(4) Parent cell will have other mechanism by which the DNA can double.
ఒక కణాన్ని DNA సంశ్లేషణను నిరోధించగల రసాయనానికి గురిచేసినచో సమ విభజన నందు దాని స్థితి
(1) మాతృ DNA కు, పిల్ల కణం DNA కు ఏ మార్పు ఉండదు.
(2) మాతృకణంలోని క్రోమోసోమ్‌కు సగము పిల్లకణంలో వుంటుంది.
(3) మాతృకణం విభజన చెందదు.
(4) DNA ను ద్విగుణీకృతం చేసుకొనుటకు మాతృ కణం నందు మరొక యాంత్రికము ఉంటుంది.

18. Vitamin $B_{12}$ is chemically called
(1) Cyanocobalamin (2) Pyridoxine (3) Folic acid (4) Riboflavin
విటమిన్ $B_{12}$ను రసాయనికంగా ఇలా పేర్కొంటారు
(1) సైనోకోబాలమిన్ (2) పైరిడాక్సిన్ (3) ఫోలిక్ ఆమ్లం (4) రైబోఫ్లావిన్

19. In a nephron this part is impermeable to water
(1) Proximal convoluted tubule (2) Distal convoluted tubule
(3) Descending limb of loop of Henle (4) Ascending limb of loop of Henle
వృక్క ప్రమాణంలో ఈ భాగం నీటికి పారగమ్యత చూపదు.
(1) సామీప్య సంవళిత నాళిక (2) దూరస్థ సంవళిత నాళిక
(3) హెన్లీ శిక్యపు అవరోహ నాళిక (4) హెన్లీ శిక్యపు ఆరోహ నాళిక

20. If blood group of mother is A (homozygous) and that of father is AB, these blood groups are not expected in their children
తల్లి రక్త వర్గం A (సమ యుగ్మజ) తండ్రి రక్త వర్గం AB, అయితే వారి పిల్లలలో ఈ రక్త వర్గాలు ఉండవు.
(1) A, B (2) A, AB (3) B, O (4) A, O

21. One of the following is Ex-situ conservation.
(1) National Parks (2) Sanctuaries
(3) Biosphere reserves (4) Cryopreservation
క్రింది వాటిలో స్థల బాహ్య సంరక్షణా విధానం
(1) జాతీయ పార్కులు (2) అభయారణ్యాలు
(3) జీవగోళ సురక్షిత కేంద్రాలు (4) అతిశీతలీకరణ

22. Digitalin extracted from fox glove plant is useful in the treatment of
(1) Cardiac problems (2) Cancer
(3) Hypertension (4) Kidney problems
ఫాక్స్‌గ్లోవ్ మొక్క నుండి లభించే డిజిటాలిన్ ఈ చికిత్సలో ఉపయోగిస్తారు.
(1) హృదయ సంబంధ సమస్యలు (2) క్యాన్సర్
(3) అధిక రక్తపోటు (4) మూత్రపిండ సమస్యలు

23. During blood clotting, thrombin converts the fibrinogen into soluble fibrin. Then it becomes insoluble fibrin threads due to the action of

(1) Factor VII (2) Factor IX (3) Factor XIII (4) Factor XII

రక్తస్కందన ప్రక్రియలో ఫైబ్రినోజన్‌ను త్రాంబిన్ కరిగే ఫైబ్రిన్‌గా మారుస్తుంది. అనంతరం ఈ కారకం చర్య వల్ల అది కరగని ఫైబ్రిన్ దారాలుగా మారుతుంది.

(1) కారకం VII (2) కారకం IX (3) కారకం XIII (4) కారకం XII

24. Pick up the mismatched pair.

(1) Skin patches - Oestrogen, progesterone
(2) Vasectomy - Family planning operation for females
(3) Amniocentesis - Identification of genetic disorders
(4) LNG 20 - Intra uterine device

తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

(1) చర్మ పట్టీలు - ఈస్ట్రోజన్, ప్రోజెస్టిరాన్
(2) వాసెక్టమీ - స్త్రీలకు చేసే కుటుంబ నియంత్రణ ఆపరేషన్
(3) ఉల్బద్రవ పరీక్ష - జన్యుపరమైన లోపాల గుర్తింపు
(4) LNG 20 - గర్భాశయాంతర సాధనం

25. Sinoatrial node is the pacemaker in human heart. It lies in the wall of

(1) Right atrium (2) Left atrium (3) Right ventricle (4) Left ventricle

మానవుని గుండెలో సిరాకర్ణికా కణుపు లయారంభకం. ఇది దీని గోడలో ఉంటుంది.

(1) కుడి కర్ణిక (2) ఎడమ కర్ణిక (3) కుడి జఠరిక (4) ఎడమ జఠరిక

26. From the following pick up the correct combinations

| S.No. | Endocrine gland | Hormone | Abnormality due to over or under secretion |
|---|---|---|---|
| I | Pituitary gland | Vasopressin | Diabetes mellitus |
| II | Pancreas | Insulin | Diabetes insipidus |
| III | Thyroid gland | Thyroxine | Cretinism |
| IV | Parathyroid glands | Parathormone | Tetany |

క్రింది వాని నుండి సరైన మేళవింపులను గుర్తించండి

| వ.సం. | అంతఃస్రావీయ గ్రంథి | హార్మోన్ | అధిక లేక అల్పస్రావం వల్ల కలిగే అసాధారణ స్థితి |
|---|---|---|---|
| I | పీయూష గ్రంథి | వాసోప్రెసిన్ | డయాబెటిస్ మెల్లిటస్ |
| II | క్లోమం | ఇన్సులిన్ | డయాబెటిస్ ఇన్‌సిపిడస్ |
| III | అవటు గ్రంథి | థైరాక్సిన్ | క్రెటినిజం |
| IV | పారాథైరాయిడ్ గ్రంథులు | పారాథార్మోన్ | ధనుర్వాతం (Tetany) |

(1) I, II (2) II, III (3) III, IV (4) II, IV

27. Arrange the following in sequential order from the production of sperms to out side in human male reproductive system.

A) Rete testis
B) Vasa efferentia
C) Vas deferens
D) Seminiferous tubules
E) Urethra
F) Ejaculatory duct
G) Epididymis

మానవ పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థలోని క్రింది భాగాలను శుక్రకణాల ఉత్పత్తి నుండి బయటకు రవాణా చేసే భాగాలను వరుసలో అమర్చండి.

A) రీటే టెస్టిస్
B) శుక్రనాళికలు
C) శుక్రవాహిక
D) శుక్రోత్పాదక నాళికలు
E) ప్రసేకం
F) స్ఖలన నాళం
G) ఎపిడిడైమిస్

(1) D-B-A-G-F-C-E
(2) A-B-C-D-E-F-G
(3) E-D-A-C-F-B-G
(4) D-A-B-G-C-F-E

---

28. The speed of sound in air is 340 $ms^{-1}$. The maximum wavelength of the sound wave that the human ear can hear is

గాలిలో ధ్వని వడి 340 $ms^{-1}$. మానవ చెవి వినగల ధ్వని యొక్క గరిష్ఠ తరంగదైర్ఘ్యం

(1) 34 m
(2) 340 m
(3) 17 m
(4) 170 m

---

29. Cryogenics is

(1) the study of the production and applications of low temperatures
(2) the study of the production and measurement of high temperatures
(3) the study of the production and applications of low pressures
(4) the study of the production and measurement of high pressures

క్రయోజెనిక్స్ అనేది

(1) తక్కువ ఉష్ణోగ్రతల ఉత్పత్తి మరియు అనువర్తనాల అధ్యయనం
(2) అధిక ఉష్ణోగ్రతల ఉత్పత్తి మరియు కొలతల అధ్యయనం
(3) తక్కువ పీడనాల ఉత్పత్తి మరియు అనువర్తనాల అధ్యయనం
(4) అధిక పీడనాల ఉత్పత్తి మరియు కొలతల అధ్యయనం

---

30. Colours produced by a thin film of oil spread on the surface of water are due to

(1) Diffraction of light
(2) Interference of light
(3) Polarization of light
(4) Scattering of light

నీటి ఉపరితలంపై చమురు యొక్క సన్నని పొర వలన రంగులు ఏర్పడుటకు గల కారణం

(1) కాంతి వివర్తనం
(2) కాంతి వ్యతికరణం
(3) కాంతి ధ్రువణం
(4) కాంతి పరిక్షేపణం

---

31. The instrument used to detect thermal radiations is

(1) Tachometer
(2) Photometer
(3) Sonometer
(4) Bolometer

ఉష్ణ వికిరణాలను గుర్తించడానికి ఉపయోగించే పరికరం

(1) టాకోమీటర్
(2) ఫొటోమీటర్
(3) సోనోమీటర్
(4) బోలోమీటర్

32. The splitting of a spectral line into various lines under the influence of a magnetic field is known as
(1) Raman effect (2) Stark effect
(3) Hall effect (4) Zeeman effect
అయస్కాంత క్షేత్ర ప్రభావం వలన వర్ణపట రేఖ వివిధ రేఖలుగా విభజించబడటాన్ని ఏమంటారు?
(1) రామన్ ప్రభావం (2) స్టార్క్ ప్రభావం
(3) హాల్ ప్రభావం (4) జీమన్ ప్రభావం

33. Nucleus of an atom consists of
(1) Electrons and protons (2) Protons and neutrons
(3) Electrons and neutrons (4) Electrons, protons and neutrons
ఒక పరమాణువు యొక్క కేంద్రకంలో ఉండేవి
(1) ఎలక్ట్రాన్లు మరియు ప్రోటాన్లు (2) ప్రోటాన్లు మరియు న్యూట్రాన్లు
(3) ఎలక్ట్రాన్లు మరియు న్యూట్రాన్లు (4) ఎలక్ట్రాన్లు, ప్రోటాన్లు మరియు న్యూట్రాన్లు

34. The normal temperature of human body in Kelvin scale is nearly
మానవ శరీరం యొక్క సాధారణ ఉష్ణోగ్రత కెల్విన్ స్కేల్‌లో సుమారుగా
(1) 37 K (2) 100 K (3) 98.4 K (4) 310 K

35. The frequency of AC current used in houses in India is about
భారతదేశంలో ఇళ్లల్లో ఉపయోగించే AC కరెంట్ యొక్క పౌనఃపున్యం సుమారుగా
(1) 100 Hz (2) 50 Hz (3) 220 Hz (4) 110 Hz

36. The substance used for the manufacturing of the electronic device transistor is
(1) Copper (2) Gold (3) Silicon (4) Iron
ఎలక్ట్రానిక్ పరికరం ట్రాన్సిస్టర్ తయారీకి ఉపయోగించే పదార్థం
(1) రాగి (2) బంగారం (3) సిలికాన్ (4) ఇనుము

37. Which quantity represents the reciprocal of the time period of sound waves?
(1) Frequency (2) Amplitude
(3) Velocity (4) Acceleration
శబ్ద తరంగాల ఆవర్తన కాలము యొక్క విలోమాన్ని సూచించు రాశి ఏది?
(1) పౌనఃపున్యం (2) కంపన పరిమితి
(3) వేగం (4) త్వరణం

38. The number of electrons with $l = 2$ ($l$ = azimuthal quantum number) in the ground state of Zn and $Zn^{2+}$ is respectively
భూస్థితిలో నున్న Zn మరియు $Zn^{2+}$ లలో $l = 2$ ($l$ = ఎజిముతల్ క్వాంటమ్ సంఖ్య) గల ఎలక్ట్రాన్‌ల సంఖ్యలు వరుసగా
(1) 10, 8 (2) 10, 10 (3) 8, 10 (4) 8, 8

39. In the periodic table on moving across a period from left to right the polarising power of ions of elements increases but on moving down a group the polarising power decreases. This makes the following pair of elements to show similar properties though their valencies are different. Which pair is that?
ఆవర్తన పట్టికలో పీరియడ్‌లో ఎడమనుంచి కుడికి పోయే కొలది మూలక అయాన్‌ల ధ్రువణ సామర్థ్యం పెరుగుతుంది, కాని ఒక గ్రూపులో పై నుంచి క్రిందికి వచ్చే కొలది ధ్రువణ సామర్థ్యం తగ్గుతుంది. దీని వలన ఇచ్చిన మూలకాల జంటల్లో ఏ జంట ధర్మాలు ఆ మూలకాల వేలన్సీలు వేరైనా ఒకటిగా ఉంటాయి?
(1) Na, Rb (2) Ca, S (3) Be, Al (4) Ge, Pb

40. The coordination number of $Na^+$ in solid crystalline NaCl is 6. What is the coordination number of $Cl^-$ in the same solid?
ఘన స్ఫటిక NaCl లో $Na^+$ యొక్క సమన్వయ సంఖ్య 6. అదే ఘనపదార్థంలో $Cl^-$ యొక్క సమన్వయ సంఖ్య ఎంత?
(1) 4 (2) 8 (3) 6 (4) 12

41. On April 11, 2023 NSE's index subsidiary, NSE Indices Limited launched the following new index.
(1) Nifty REITs and InvITs (2) Nifty India Digital
(3) Nifty Transport and Logistics (4) Nifty Energy
ఈ క్రింది కొత్త సూచీను ఏప్రిల్ 11, 2023న NSE యొక్క ఇండెక్స్ అనుబంధ సంస్థ, NSE ఇండిసీస్ లిమిటెడ్ ప్రారంభించింది.
(1) నిఫ్టీ REITs & InvITs (2) నిఫ్టీ ఇండియా డిజిటల్
(3) నిఫ్టీ ట్రాన్స్‌పోర్ట్ & లాజిస్టిక్స్ (4) నిఫ్టీ ఎనర్జి

42. "The Elephant Whisperers" won the 95th Academy Award in the category of
(1) Animated Feature Film (2) Documentary Short Film
(3) Documentary Feature Film (4) International Feature Film
"ద ఎలిఫెంట్ విస్పరర్స్" ఈ విభాగంలో 95వ అకాడమీ అవార్డును గెలుచుకుంది.
(1) యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ (2) డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్
(3) డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ (4) ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్

43. Choose the incorrect pair with reference to Asian Wrestling Championships 2023, India's medal winners.
(1) Aman Sehrawat : Gold medal (57 kg Freestyle) Men
(2) Manisha : Bronze Medal (65 kg Freestyle) Women
(3) Nisha Dahiya : Bronze Medal (68 kg Freestyle) Women
(4) Anshu Malik : Bronze Medal (57 kg Freestyle) Women
ఆసియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్ 2023 భారతదేశ పతక విజేతలకు సంబంధించి సరికాని జతను ఎన్నుకోండి.
(1) అమన్ సెహ్రావత్ : బంగారు పతకం (57 kg పురుషుల ఫ్రీ స్టైల్)
(2) మనీషా : కంచు పతకం (65 kg మహిళల ఫ్రీ స్టైల్)
(3) నిషా దహియా : కంచు పతకం (68 kg మహిళల ఫ్రీ స్టైల్)
(4) అన్షుమాలిక్ : కంచు పతకం (57 kg మహిళల ఫ్రీ స్టైల్)

44. The following institutions released the Global Multidimensional Poverty Index-2023 on 11th July 2023.
    a) United Nations Development Programme (UNDP)
    b) International Monetary Fund (IMF)
    c) Oxford Poverty and Human Development Initiative (OPHI)
    d) World Health Organization (WHO)

    ప్రపంచ బహుముఖ పేదరిక సూచి-2023 నివేదికను 11 జూలై 2023న ఈ క్రింది సంస్థలు విడుదల చేసాయి.
    a) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పథకం (UNDP)
    b) అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)
    c) ఆక్స్‌ఫర్డ్ పవర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ (OPHI)
    d) ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO)

    (1) (a) & (b) (2) (b) & (c) (3) (c) & (d) (4) (a) & (c)

45. During the Independence day celebrations of 2023, around 1800 people of different vocations with their spouse have been invited as Special Guests. Which of the category was not among them
    (1) 400 Sarpanches of more than 660 Vibrant villages.
    (2) 250 from Farmer Producer Organisations.
    (3) 50 Shram Yogis of Central Vista Project.
    (4) 50 each University teachers, doctors and Film workers.

    2023 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వివిధ వృత్తులకు చెందిన 1800 మంది ప్రజలు వారి జీవిత భాగస్వామితో కలిపి ప్రత్యేక అతిధులుగా ఆహ్వానించబడ్డారు. వారిలో లేని వర్గం ఎవరు
    (1) 660 పైగా ఉజ్వల గ్రామాలకు చెందిన 400 మంది సర్పంచ్‌లు.
    (2) రైతు ఉత్పత్తిదారు సంస్థల నుండి 250 మంది.
    (3) సెంట్రల్ విస్టా ప్రాజెక్టుకు చెందిన 50 మంది శ్రమ యోగులు.
    (4) 50 మంది చొప్పున యూనివర్సిటీ టీచర్లు, డాక్టర్లు మరియు సినిమా కార్మికులు.

46. During Union Budget 2023-24 presentation, Finance Minister said that to service in three focus areas, the following four opportunities can be transformative during Amrit Kaal.
    a) Economic Empowerment of Women
    b) PM VIKAS
    c) Tourism
    d) PM AWAS Yojana
    e) Green growth

    2023-24 కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి మూడు నిర్దిష్ట రంగాలకు సేవలందించేలా అమృత కాలంలో ఈ క్రింది నాలుగు పరివర్తనాత్మక అవకాశాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అవి
    a) మహిళల ఆర్థిక సాధికారత
    b) పి.ఎమ్ - వికాస్
    c) పర్యాటకం
    d) పి.ఎమ్ ఆవాస్ యోజన
    e) హరితవృద్ధి

    (1) (a), (b), (c) & (d) (2) (a), (b), (c) & (e)
    (3) (a), (b), (d) & (e) (4) (b), (c), (d) & (e)

47. The aim of the '75/25' initiative, announced by the Union Health Ministry in May 2023 is
(1) 75,000 Primary Health Care Centres to be established by 2025 in Tribal areas.
(2) 75 million people with 25 types of cancers are to be treated through PHCs.
(3) 75,000 Primary Health Care centers to be established to cure 25 noncommunicable diseases.
(4) 75 million people with hypertension and diabetes to be put on Standard Care by 2025 through PHCs.

మే 2023 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన '75/25' ఇనీషియేటివ్ యొక్క లక్ష్యం
(1) 2025 నాటికి గిరిజన ప్రాంతాలలో 75,000 ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ల ఏర్పాటు.
(2) 25 రకాల కాన్సర్లతో బాధపడుతున్న 75 మిలియన్ల ప్రజలకు PHC ల ద్వారా చికిత్స అందించడం.
(3) 25 నాన్‌కమ్యునికబుల్ వ్యాధులను నయంచేయడానికి 75,000 ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లను స్థాపించడం.
(4) 2025 నాటికి హైపర్‌టెన్షన్ మరియు డయాబెటిస్‌తో ఉన్న 75 మిలియన్ ప్రజలకు PHC ల ద్వారా ప్రామాణిక సంరక్షణ కల్పించుట.

---

48. According to the Economic Survey 2022-23, Central and State Government's budgeted expenditure on health sector in the financial year 2023 (BE) is
(1) 3.1% of the GDP (2) 2.1% of the GDP
(3) 3.4% of the GDP (4) 2.5% of the GDP

ఎకనామిక్ సర్వే 2022-23 ప్రకారం ఆరోగ్యరంగంపై ఆర్థిక సంవత్సరం 2023 (BE) లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెటెడ్ వ్యయం
(1) GDP లో 3.1% (2) GDP లో 2.1%
(3) GDP లో 3.4% (4) GDP లో 2.5%

---

49. Supreme Court sets up three-member committee comprising former women High Court Judges to focus on relief and rehabilitation in violence-affected Manipur. The Committee is headed by
(1) Justice Shalini Phansalkar Joshi (2) Justice Indira Banerjee
(3) Justice Asha Menon (4) Justice Gita Mittal

హింస-ప్రభావిత మణిపూర్‌లో ఉపశమనం మరియు పునరావాసంపై దృష్టి సారించేందుకు సుప్రీంకోర్టు మాజీ మహిళా హైకోర్టు న్యాయమూర్తులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్నది.
(1) జస్టిస్ షాలిని ఫన్సల్కర్ జోషి (2) జస్టిస్ ఇందిరా బెనర్జీ
(3) జస్టిస్ ఆశా మీనన్ (4) జస్టిస్ గీతా మిట్టల్

---

50. Which of the following are associated with 'Digital Payment Utsav' held in February 2023.
a) Digi Dhan Awards.
b) Digital Payment Sandesh Yatra.
c) Launched by the Ministry of Commerce.
d) G20 Co-branded QR code.
ఈ క్రింది వానిలో ఫిబ్రవరి 2023లో జరిగిన 'డిజిటల్ పేమెంట్ ఉత్సవ్' తో సంబంధం కలిగినవి ఏవి?
a) డిజి ధన్ అవార్డులు.
b) డిజిటల్ పేమెంట్ సందేశ్ యాత్ర.
c) వాణిజ్య మంత్రిత్వశాఖచే ప్రారంభించబడింది.
d) జి20 కో-బ్రాండెడ్ QR కోడ్.
(1) (a), (b) & (c) (2) (b), (c) & (d) (3) (a), (b) & (d) (4) (a), (c) & (d)

51. On 10th January 2023, the three procurement proposals were approved by the Defence Acquisition Council (DAC) headed by the Defence Minister Rajnath Singh at a total cost of Rs. 4,276 crores. Which one of the following was not in the list of procurement.
(1) HELINA - Anti-Tank Guided Missiles
(2) Advanced Heron drones
(3) VSHORAD (IR Homing) missile system
(4) Brahmos Launcher and Fire Control System
జనవరి 10, 2023 న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశమైన రక్షణ కొనుగోళ్ళ మండలి (DAC) 4,276 కోట్ల రూపాయలతో మూడు సేకరణ ప్రతిపాదనలను ఆమోదించింది. క్రింది వాటిలో సేకరణ జాబితాలో లేనిది ఏది?
(1) హెలీనా - ట్యాంకు విధ్వంసక గైడెడ్ క్షిపణులు
(2) అధునాతన హెరాన్ డ్రోన్లు
(3) VSHORAD (IR హోమింగ్) క్షిపణి వ్యవస్థ
(4) బ్రహ్మోస్ లాంచర్ అండ్ ఫైర్ కంట్రోల్ సిస్టమ్

52. The Prime Minister Shri Narendra Modi inaugurated the program "Commemoration of 50 years of Project Tiger" in
(1) Guwahati (2) Mysuru (3) Hyderabad (4) Chennai
ప్రాజెక్టు టైగర్ 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇక్కడ ప్రారంభించారు.
(1) గౌహతి (2) మైసూరు (3) హైదరాబాద్ (4) చెన్నై

53. The Indians elected for Advisory Committee of COP-28 (Conference of Parties-28) Presidency are
a) Mukesh Ambani b) Sunita Narain
c) Nirmala Seetharaman d) Neera Tandon
COP-28 (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్-28) ప్రెసిడెన్సీ సలహా కమిటీకి ఎన్నికయిన భారతీయులు
a) ముఖేష్ అంబాని b) సునీతా నరైన్
c) నిర్మలా సీతారామన్ d) నీరా టాండన్
(1) (a) & (c) (2) (a), (b) & (c) (3) (a), (b) & (d) (4) (a) & (b)

54. The Golden lotus award for best feature film in 69th National Film Awards won by the film and its director respectively
(1) RRR and S.S. Rajamouli
(2) Rocketry : The Nambi Effect and Manish Saini
(3) Meppadiyan and Vishnu Mohan
(4) Rocketry : The Nambi Effect and R. Madhavan
69వ జాతీయ చలనచిత్ర అవార్డులలో బంగారు కమలం గెలుపొందిన జాతీయ ఉత్తమ చిత్రం మరియు దాని దర్శకుడు
(1) RRR మరియు S.S. రాజమౌళి
(2) రాకెట్రి : ద నంబి ఎఫెక్ట్ మరియు మనీష్ షైనీ
(3) మెప్పాడియన్ మరియు విష్ణు మోహన్
(4) రాకెట్రి : ద నంబి ఎఫెక్ట్ మరియు R. మాధవన్

55. Choose the correct pairs regarding conferences/summits with the respective places which were being held in August/September 2023.
a) World Coffee Conference - Bengaluru
b) The Business 20 (B20) Summit India 2023 - Varanasi
c) The first WHO Traditional Medicine Global Summit - Gandhi Nagar
d) The Youth 20 (Y20) Summit - New Delhi
ఆగస్టు/సెప్టెంబర్ 2023లలో క్రింది కాన్ఫరెన్స్‌లు/సదస్సులను అవి నిర్వహించే ప్రదేశాలకు సంబంధించి సరైన జతలను ఎంపిక చేయండి
a) వరల్డ్ కాఫీ కాన్ఫరెన్స్ - బెంగళూరు
b) బిజినెస్ 20 (బి20) సదస్సు ఇండియా 2023 - వారణాసి
c) ది ఫస్ట్ WHO ట్రెడిషనల్ మెడిసిన్ గ్లోబల్ సమ్మిట్ - గాంధీనగర్
d) ది యూత్ 20 (Y20) సమ్మిట్ - న్యూఢిల్లీ
(1) (a) & (c) (2) (b) & (d) (3) (a) & (b) (4) (c) & (d)

56. For the first time, the Scientists of the following country, have created mice with two biological fathers by generating eggs from male cells.
(1) Germany (2) Sweden (3) Japan (4) Israel
మొట్టమొదటి సారిగా, ఈ క్రింది దేశానికి చెందిన శాస్త్రవేత్తలు మగ ఎలుక కణాల నుండి గుడ్లను ఉత్పత్తి చేయడం ద్వారా రెండు జీవ సంబంధమైన తండ్రులతో ఎలుకలను సృష్టించారు.
(1) జర్మనీ (2) స్వీడన్ (3) జపాన్ (4) ఇజ్రాయిల్

57. First time in the history of the Upper House, four women members were nominated to the panel of Vice Chair Persons. Who was not in the list?
(1) Smt. P.T. Usha (2) Smt. S. Phangnon Konyak
(3) Dr. Fauzia Khan (4) Smt. Priyanka Chaturvedi
ఎగువసభ చరిత్రలో మొట్టమొదటి సారిగా నలుగురు మహిళా సభ్యులను ఉపాధ్యక్ష ప్యానెల్‌కు నామినేట్ చేశారు. ఆ జాబితాలో లేనివారు
(1) శ్రీమతి పి.టి. ఉష (2) శ్రీమతి ఎస్.ఫాంగ్నాన్ కోన్యాక్
(3) డాక్టర్ ఫౌజియా ఖాన్ (4) శ్రీమతి ప్రియాంక చతుర్వేది

58. Expand PAPA regarding Aditya L1 mission of ISRO.
(1) Plasma Analyser Package for Aditya
(2) Plannet Aditya Plasma for Analysis
(3) Plasma Advanced Portal for Analysis
(4) Plannet Advanced Plasma for Aditya

ISRO మిషన్ Aditya L1 కి సంబంధించి PAPA ను విస్తరించండి.
(1) ప్లాస్మా అనలైజర్ ప్యాకేజి ఫర్ ఆదిత్య
(2) ప్లానెట్ ఆదిత్య ప్లాస్మా ఫర్ అనాలసిస్
(3) ప్లాస్మా అడ్వాన్స్‌డ్ పోర్టల్ ఫర్ అనాలసిస్
(4) ప్లానెట్ అడ్వాన్స్‌డ్ ప్లాస్మా ఫర్ ఆదిత్య

---

59. Choose the correct sentences regarding Central Government Scheme "PM Vishwakarma".
a) It is for the period of 5 years from FY 2023-24 to FY 2027-28.
b) It aims to strengthen the Guru-Shishya parampara or family based practice of traditional skills.
c) 21 traditional trades to be covered in the first instance.
d) It provides credit support upto Rs. 1 Lakh (First Tranche) and Rs. 2 Lakh (Second Tranche) with a concessional interest rate of 5%.

కేంద్ర ప్రభుత్వ పథకం "PM విశ్వకర్మ" కు సంబంధించి సరైన వాక్యములు ఎంపిక చేయండి.
a) ఇది FY 2023-24 నుండి FY 2027-28 వరకూ 5 సంవత్సరముల కాల వ్యవధి కొరకు ఏర్పడింది.
b) దీని లక్ష్యం గురు-శిష్య పరంపరను దృఢతరం చేయడం లేదా కుటుంబ ఆధారిత నైపుణ్యాల అభ్యాసాన్ని ధృఢతరం చేయడం.
c) మొదటి దశలో 21 సాంప్రదాయ వ్యాపారాలను దీనిలోకి తీసుకువస్తారు.
d) ఇది లక్షరూపాయల వరకు (మొదటి దఫా) 2 లక్షల రూపాయల వరకు (రెండవ దఫా) 5% రాయితీ వడ్డీ రేటుతో రుణ మద్దతును అందిస్తుంది.

(1) (a), (b) & (c) (2) (b), (c) & (d) (3) (a), (c) & (d) (4) (a), (b) & (d)

---

60. Choose the correct answer from the following statements with reference to the French Open 2023.
a) Miyu Kato and Tim Puetz clinched the mixed double title.
b) Sander Gille and Joran Vliegen clinched the men's doubles title.
c) It is the 3rd French open title for Djokovic and Iga Swiatek.
d) Hsieh Su-Wei and Wang Xinyu clinched the women's doubles title.

ఫ్రెంచ్ ఓపెన్ 2023 కి సంబంధించి క్రింది వ్యాఖ్యల నుండి సరైన సమాధానం ఎన్నుకోండి.
a) మియు కాటో మరియు టిమ్ పుట్జ్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు.
b) సాండెర్ గిల్లీ మరియు జోరాన్ లీజేన్‌లు పురుషుల డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు.
c) జోకోవిచ్ మరియు ఇగా స్వియాటెక్‌లకు ఇది 3వ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్.
d) హెచ్ సువీ మరియు వాంగ్ గ్జిన్యూ మహిళల డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు.

(1) (a), (b) & (c) (2) (a), (b) & (d) (3) (b), (c) & (d) (4) (a), (c) & (d)

61. Match the following winners with their awards of 95$^{th}$ Academy Awards.

| List-I | | List-II | |
|---|---|---|---|
| a) | Brendan Fraser | i) | Best Actress |
| b) | Michelle Yeoh | ii) | Best Actress in supporting role |
| c) | Ke Huy Quan | iii) | Best Actor |
| d) | Jamie Lee Curtis | iv) | Best Actor in supporting role |

95వ అకాడమీ అవార్డులకు సంబంధించి విజేతలను వారి అవార్డులతో జతపరచండి.

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | బ్రెండన్ ఫ్రేజర్ | i) | ఉత్తమ నటి |
| b) | మేఛెల్లీ యో | ii) | ఉత్తమ సహాయ నటి |
| c) | కె హ్యూ క్వాన్ | iii) | ఉత్తమ నటుడు |
| d) | జెమి లీ కర్టిస్ | iv) | ఉత్తమ సహాయ నటుడు |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-iii, b-i, c-iv, d-ii
(2) a-i, b-iii, c-iv, d-ii
(3) a-ii, b-iv, c-i, d-iii
(4) a-iii, b-i, c-ii, d-iv

62. On August 17, 2023 the President of India Smt. Droupadi Murmu launched Vindhyagiri. Vindhyagiri is a
(1) Project to protect the forests on hills
(2) Navy ship of project 17A
(3) Special program to supply pure water in tribal areas
(4) Missile recently developed by DRDO

ఆగష్టు 17, 2023 న భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపధి ముర్ము "వింధ్యగిరి" ని ప్రారంభించారు. వింధ్యగిరి ఒక
(1) గిరులపై అడవుల పరిరక్షణ ప్రాజెక్ట్
(2) ప్రాజెక్ట్ 17A లో భాగమైన నావిషిప్
(3) గిరిజన ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కోసం ఉద్దేశించిన ప్రత్యేక పథకం
(4) DRDO ఇటీవల అభివృద్ధి చేసిన మిస్సైల్

63. In March 2023 WHO certified the following countries as malaria-free.
(1) Bahrain and Jordan
(2) Armenia and Albania
(3) Kazakhstan and Argentina
(4) Azerbaijan and Tajikistan

మార్చి 2023లో WHO ఈ క్రింది దేశాలను మలేరియా రహిత దేశాలుగా ధృవీకరించింది.
(1) బహ్రెయిన్ మరియు జోర్డాన్
(2) అర్మేనియా మరియు అల్బేనియా
(3) కజకిస్తాన్ మరియు అర్జెంటినా
(4) అజర్‌బైజాన్ మరియు తజికిస్తాన్

64. Identify the correct pairs from the following with reference to IIFA Awards 2023.
   a) Best performance in supporting role (Female) : Mouni Roy
   b) Best performance in supporting role (Male) : Anil Kapoor
   c) Best Playback singer (Female) : Kavita Seth
   d) Best Director : Sanjay Leela Bhansali

   IIFA అవార్డులు 2023 కి సంబంధించి క్రింది వాటిలో సరైన జతలను గుర్తించండి.
   a) ఉత్తమ సహాయ నటి : మౌని రాయ్
   b) ఉత్తమ సహాయ నటుడు : అనిల్ కపూర్
   c) ఉత్తమ నేపథ్య గాయని : కవితాసేథ్
   d) ఉత్తమ దర్శకుడు : సంజయ్ లీలా బన్సాలీ

   (1) (a) & (b) (2) (a), (b) & (c) (3) (a), (b) & (d) (4) (b) & (c)

---

65. In the 8th National Photography Awards presented in March 2023, "The Lifetime Achievement Award" was received by
   (1) Sasi Kumar Ramachandran (2) Arun Saha
   (3) Dipjyoti Banik (4) Sipra Das

   మార్చి 2023 లో ఇవ్వబడిన 8వ నేషనల్ ఫొటోగ్రఫీ అవార్డులలో 'జీవన సాఫల్య అవార్డు' పొందినవారు
   (1) శశి కుమార్ రామచంద్రన్ (2) అరుణ్ సాహ
   (3) దీప్‌జ్యోతి బనిక్ (4) సిప్రా దాస్

---

66. 'Millets Giveaway' is a special marketing campaign being undertaken by Small Farmer's Agri Business Consortium. It supports three main areas. Which of the following was not among them.
   (1) Motivates general public to buy directly from FPO farmers.
   (2) Buyers get to experience how easy it is to use ONDC's My Store platform.
   (3) Millets being the focus for the year with #IYM2023, this campaign motivates more people to adopt #Shree Ann.
   (4) Attracting more FDIs in the field of millet farming.

   స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సోర్టియం చేపట్టిన ప్రత్యేక మార్కెటింగ్ ప్రచారం 'మిల్లెట్స్ గివ్అవే'. ఇది మూడు ప్రధాన అంశాలకు మద్దతునిస్తుంది. ఈ క్రింది వాటిలో ఆ మూడింటిలో లేనిది.
   (1) FPO రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయవలసిందిగా సాధారణ ప్రజలకు ప్రేరణను ఇస్తుంది.
   (2) ONDCకు చెందిన మైస్టోర్ ప్లాట్‌ఫాంను ఉపయోగించడం సులువు అనే అనుభవం కొనుగోలుదారుకు వస్తుంది.
   (3) #ఐవైఎం2023కి చిరుధాన్యాలు కేంద్రంగా ఉండడంతో, ఈ ప్రచారం మరింత మంది వ్యక్తులు #శ్రీ అన్నాన్ని స్వీకరించేందుకు ప్రేరణ ఇస్తుంది.
   (4) చిరుధాన్యాల సాగు రంగంలో అధిక FDIలను ఆకర్షించడం.

67. Match the following Prime Ministers/Presidents with their countries as on August 2023.

| List-I | | List-II | |
|---|---|---|---|
| a) | Prime Minister of Greece | i) | Kyriakos Mitsotakis |
| b) | Prime Minister of Thailand | ii) | Bola Ahmed Tinubu |
| c) | President of Turkiye | iii) | Srettha Thavisin |
| d) | President of Nigeria | iv) | Recep Tayyip Erdogan |

ఆగష్టు 2023 నాటికి క్రిందనీయబడిన దేశ ప్రధాని/అధ్యక్షులను వారి వారి దేశాలతో జతచేయండి

| జాబితా - I | | జాబితా - II | |
|---|---|---|---|
| a) | గ్రీస్ ప్రధానమంత్రి | i) | కిరియాకోస్ మిట్సొటకిస్ |
| b) | థాయ్‌లాండ్ ప్రధానమంత్రి | ii) | బోల అహ్మద్ టినుబు |
| c) | టర్కియె అధ్యక్షుడు | iii) | శ్రేట్ట తావిసిన్ |
| d) | నైజీరియా అధ్యక్షుడు | iv) | రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ |

The correct answer is :

సరియైన సమాధానము :

(1) a-i, b-iii, c-ii, d-iv (2) a-i, b-iii, c-iv, d-ii
(3) a-iii, b-ii, c-iv, d-i (4) a-iv, b-i, c-ii, d-iii

---

68. One of the following was not among the winners of Paramvir Chakra during the Republic Day Celebrations of 2023.

(1) Bana Singh (2) Yogendra Singh Yadav
(3) Jas Ram Singh (4) Sanjay Kumar

ఈ క్రింది వారిలో 2023 రిపబ్లిక్ డే వేడుకలలో పరమవీర చక్ర అవార్డు పొందనివారు.

(1) బాణా సింగ్ (2) యోగేంద్ర సింగ్ యాదవ్
(3) జస్ రామ్ సింగ్ (4) సంజయ్ కుమార్

---

69. The First Women Officer to command front line IAF combat unit.

(1) Rajasri Ramasethu (2) Shaliza Dhami
(3) Arti Sarin (4) Ruchi Sarma

ఫ్రంట్‌లైన్ IAF కాంబాట్ యూనిట్‌ను కమాండ్ చేసిన తొలి మహిళా ఆఫీసర్

(1) రాజశ్రీ రామసేతు (2) షాలిజా ధామి
(3) ఆర్తి సరీన్ (4) రుచి శర్మ

---

70. “Viksit Bharat - aimed at Empowering Citizens and Reaching the Last Mile” is the theme of

(1) Civil Services Day - 2023 (2) Semicon India Conference - 2023
(3) Constitution Day - 2023 (4) Population Day - 2023

“వికసిత్ భారత్ - ఎయిమ్డ్ ఎట్ ఎంపవరింగ్ సిటిజెన్స్ అండ్ రీచింగ్ ద లాస్ట్‌మైల్” అనునది దీని ఇతివృత్తం

(1) సివిల్ సర్వీసెస్ డే - 2023 (2) సెమీకాన్ ఇండియా సమావేశం - 2023
(3) కాన్‌స్టిట్యూషన్ డే - 2023 (4) పాపులేషన్ డే - 2023

71. In the following stadium, the Prime Minister Shri Narendra Modi inaugurated the year long celebrations commemorating the $200^{th}$ birth anniversary of Maharshi Dayanand Saraswati.
(1) Talkatora Stadium, Delhi
(2) Veer Savarkar Indoor Stadium, Gujarat
(3) Swami Vivekananda Indoor Stadium, Gujarat
(4) Indira Gandhi Indoor Stadium, Delhi
మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి సందర్భంగా ఏడాది పాటు నిర్వహించే వేడుకలను ఈ క్రింది స్టేడియంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు.
(1) తల్కతోరా స్టేడియం, ఢిల్లీ
(2) వీర్ సావర్కర్ ఇండోర్ స్టేడియం, గుజరాత్
(3) స్వామి వివేకానంద ఇండోర్ స్టేడియం, గుజరాత్
(4) ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియం, ఢిల్లీ

---

72. In May 2023, the QUAD leaders announced the following initiatives.
a) Clean Energy Supply Chain Initiative.
b) The Quad Vaccine Partnership and Global Health Security.
c) Quad Infrastructure Fellowship Programme
d) Partnership for Cable Connectivity and Resilience.
మే 2023 లో QUAD నాయకులు ఈ క్రింది కార్యక్రమాలను ప్రకటించారు.
a) క్లీన్ ఎనర్జీ సప్లై చైన్ ఇనీషియేటీవ్
b) ద క్వాడ్ వాక్సిన్ పార్టనర్‌షిప్ మరియు గ్లోబల్ హెల్త్ సెక్యూరిటీ
c) క్వాడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెలోషిప్ ప్రోగ్రామ్
d) పార్టనర్‌షిప్ ఫర్ కేబుల్ కనెక్టివిటీ అండ్ రెసిలియన్స్
(1) (a), (b) & (d) (2) (a), (b) & (c) (3) (a), (c) & (d) (4) (b), (c) & (d)

---

73. RBI has launched a pilot project in retail segment of the Central Bank Digital Currency (CBDC) on 1st December, 2022. Regarding this which of the following statement is incorrect.
(1) It is issued in the same denominations as the paper currency and coins.
(2) CBDC will earn interest like on cash.
(3) It is distributed through financial intermediaries i.e. banks.
(4) Transactions can be both Person to Person and Person to Merchant.
RBI డిసెంబర్ 1, 2022న సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (CBDC) రిటైల్ విభాగంలో పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. దానికి సంబంధించి క్రింది వానిలో సరికాని వ్యాఖ్య ఏది?
(1) ఇది పేపర్ కరెన్సీ మరియు నాణేల మాదిరిగా అదే విలువలతో జారీ చేయబడింది.
(2) నగదువలే CBDC కూడా వడ్డీ పొందుతుంది.
(3) ఇది ఆర్థిక మధ్యవర్తుల ద్వారా అనగా బ్యాంకుల ద్వారా పంపిణీ చేయబడుతుంది.
(4) లావాదేవీలు వ్యక్తి నుండి వ్యక్తికి మరియు వ్యక్తి నుండి వ్యాపారికి రెండూ కావచ్చు.

74. The "Mawmluh Cave" has been listed as UNESCO's one of the "First 100 IUGS (International Union of Geological Sciences) Geological Sites" in the world. The length of this cave approximately

(1) 10.2 km (2) 9.2 km (3) 8.2 km (4) 7.2 km

"మౌలుహ్ గుహ" ప్రపంచంలో మొదటి 100 IUGS (ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ జియోలాజికల్ సైన్సెస్) భౌగోళిక ప్రదేశాలలో ఒకటిగా యునెస్కో జాబితాలో చేర్చబడింది. ఈ గుహ పొడవు దాదాపుగా

(1) 10.2 కి.మీ (2) 9.2 కి.మీ (3) 8.2 కి.మీ (4) 7.2 కి.మీ

---

75. "UN High Seas Treaty" framed in March 2023. It is vital for achieving the following goals.

a) 2030 Agenda for Sustainable Development.

b) Kunming-Montreal Global Biodiversity Framework.

c) Protect the defence rights on sea waters of the countries.

d) Protection of 30% of planet's lands and inland waters, as well as of marine and coastal areas by 2030.

మార్చి 2023లో రూపొందించబడిన "UN హై సీస్ ట్రిటీ" ఈ క్రింది లక్ష్యాలను సాధించడంలో కీలకమైనది.

a) 2030 ఎజెండా ఫర్ సస్టెయినబుల్ డెవెలప్‌మెంట్.

b) కున్‌మింగ్ - మాంట్రియల్ గ్లోబల్ బయోడైవర్సిటీ ఫ్రేమ్ వర్క్.

c) సముద్ర జలాలపై దేశాల రక్షణ హక్కుల పరిరక్షణ.

d) 2030 నాటికి 30% భూభాగం మరియు లోతట్టు జలాలను, అదే విధంగా సముద్ర మరియు తీర ప్రాంతాలను పరిరక్షించడం.

(1) (a), (b) & (c) (2) (b), (c) & (d)

(3) (a), (b) & (d) (4) (a), (c) & (d)

---

76. The Union Cabinet has approved procurement of 70 HTT-40 Basic Trainer Aircrafts from the following company for the Indian Air Force at a cost of Rs. 6,828.36 Crores.

భారత వైమానిక దళం కోసం రూ. 6,828.36 కోట్ల వ్యయంతో 70 హెచ్‌టీటీ-40 బేసిక్ ట్రైనర్ ఎయిర్ క్రాఫ్ట్‌లను ఈ క్రింది సంస్థ నుండి కొనుగోలు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

(1) HAL (2) BDL (3) L & T Ltd. (4) BEL

---

77. Choose the incorrect pair regarding the books and authors.

(1) Fit at Any Age - Michelle Obama

(2) War & Woman - M.A. Hasan

(3) 'Dayanadi' poetry collection - Gayatribala Panda

(4) Why can't Elephants be Red - Vani Tripathi

పుస్తకాలు మరియు రచయితలకు సంబంధించి సరికాని జతను ఎంపిక చేయండి.

(1) ఫిట్ ఎట్ ఎనీ ఏజ్ - మిచెల్లి ఒబామా

(2) వార్ అండ్ ఉమన్ - M.A. హసన్

(3) 'దయానది' కవితా సంకలనం - గాయత్రి బాలాపండా

(4) వై కాంట్ ఎలిఫెంట్స్ బి రెడ్ - వాణి త్రిపాఠి

---

78. The Titan submersible, operated by OceanGate expedition to explore the wreckage of Titanic was imploded in Atlantic Ocean with 5 crew members in it. The Co-founder and CEO of OceanGate is

(1) Paul Henri Nargeolet (2) Dawood Suleman
(3) Hamish Harding (4) Stockton Rush

ఓషన్‌గేట్ సంస్థ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో టైటానిక్ శిథిలాలను చూడడానికి వెళ్ళిన టైటాన్ సబ్‌మెర్సిబుల్, అట్లాంటిక్ సముద్రంలో పేలిపోయింది. ఈ ఓషన్ గేట్ సహావ్యవస్థాపకుడు మరియు CEO

(1) పాల్ హెన్రీ నార్జియోలెట్ (2) దావూద్ సులేమాన్
(3) హమీష్ హర్డింగ్ (4) స్టాక్టన్ రష్

---

79. Expand the Central Sector Scheme 'RAMP' programme

(1) Raising and Awakening of Make in India Project
(2) Raising and Accelerating MSME Performance
(3) Revamping and Assisting MSME Programme
(4) Revamping and Accelerating Matru vandanam Project

కేంద్ర ప్రభుత్వ స్కీమ్ 'RAMP' ప్రోగ్రామ్‌ను విస్తరించండి

(1) రైజింగ్ అండ్ అవేకనింగ్ ఆఫ్ మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్ట్
(2) రైజింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ MSME పెర్‌ఫార్మన్స్
(3) రీవాంపింగ్ అండ్ అసిస్టింగ్ MSME ప్రోగ్రామ్
(4) రీవాంపింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ మాతృ వందనం ప్రాజెక్ట్

---

80. According to the UNCTAD's World Investment Report 2023, released in July 2023 the global foreign direct investment declined in 2022 by

UNCTAD జూలై 2023 లో విడుదల చేసిన వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ రిపోర్ట్ 2023 ప్రకారం 2022 లో ప్రపంచ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల తగ్గుదల

(1) 12% (2) 13% (3) 14% (4) 15%

---

81. As per the statement given by the Union Minister of Law and Justice on 6th March 2023, in last 8 years the Union Government has undertaken a big exercise to repeal obsolete and archaic laws and X number of such laws have been removed from statute book. In the coming Parliament session, Union Ministry of law and justice is set to bring a bill to repeal Y number of more obsolete laws and other such provisions. Here X and Y are respectively

కేంద్ర న్యాయశాఖా మంత్రి మార్చి 6, 2023న తెలిపిన ప్రకారం గత 8 సంవత్సరాలలో భారత ప్రభుత్వం వాడుకలోలేని మరియు పురాతనమైన X సంఖ్యలో చట్టాలను శాసన పుస్తకం నుండి తొలగించింది. అలాంటి మరో Y సంఖ్యలో చట్టాలను తొలగించడానికి రాబోయే పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ బిల్లు ప్రవేశపెట్టనుంది. ఇక్కడ X మరియు Yలు వరుసగా

(1) 1846, 65 (2) 1486, 46 (3) 1846, 46 (4) 1486, 65

